APTEL /26/A1193

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి....



ప్రతిక్షణం... ప్రజల కోసం...

www.netishubhodaya.com

96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి : 1 సంచిక : 176 సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు పేజీలు : 8 ఆదివారం 16 ఆగస్టు 2026 వెల : 05/-

### చేతిలో జాతీయ జెండా..

# గుండెలో బలమైన ఎజెండా

- దేశంకోసం త్యాగం చేసిన వారి స్ఫూర్తితో ముందుకు సాగాలి
- అమరావతిలో తొలిసారిగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుక
- జెండా అవిష్కరించి...ప్రసంగించిన సిఎం చంద్రబాబు





అమరావతి, ఆగస్టు 15: మన చేతిలో జాతీయ జెండా ఉండాలి.. మన గుండెల్లో దేశం కోసం బలమైన అజెండా ఉండాలని ముఖ్య మంత్రి చంద్రబాబు అన్నారు. రాజధాని అమరావతి లోని రాయపూడి పరేడ్ మైదానంలో తొలిసారిగా నిర్వహించిన 80వ స్వాతంత్ర్య వేడుకలకు ముఖ్య మంత్రి హాజరై జాతీయ జెండాను ఎగుర వేశారు. ఏపీ రాజధాని అమరావతిలో తొలిసారిగా స్వాతంత్ర్య వేడుకలను ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తోంది. రాయపూడిలోని పరేడ్ గ్రౌండ్‌లో స్వర్ణాంధ్ర -2047 థీమ్‌తో వేడు కలు నిర్వహించారు. రాజధానిలో జరుగుతోన్న 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరై.. జాతీయ జెండాను ఆవిష్కరించారు. సీడ్ యాక్సెస్ రోడ్డు మీదుగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుక జరిగే వేదిక వద్దకు సీఎం కాన్వాయ్‌తో బుల్లెట్ ఎస్కార్ట్ చేరుకుంది. ఈ సందర్భంగా సీఎంకు డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఇతర ఉన్నతాధికారులు

2లో

### దేశ భవిష్యత్ ప్రగతికి

# సరికొత్త దిశానిర్దేశం

- ఆయా రంగాల్లో స్వయంసమృద్ధితో వికసిత భారత్ సాధ్యం
- ఆర్థిక,సామాజిక ఎదుగుదలకు చోదకశక్తి కావడం తథ్యం
- సప్తధార సందేశం ఇచ్చిన ప్రధాని నరేద్ర మోడీ



న్యూఢిల్లీ, ఆగస్టు 15: భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట వేదికగా ప్రధాని నరేంద్ర మోడీ చేసిన ప్రసంగం దేశ భవిష్యత్తు ప్రగతికి సరికొత్త దిశానిర్దేశం చేసింది. 2047 నాటికి 'వికసిత్ భారత్', స్వయంసమృద్ధి సాధించడమే లక్ష్యంగా, దేశాన్ని నడిపించే ఏడు ప్రాథమిక శక్తులను 'సప్తధార' పేరుతో ఆయన ఆవిష్కరించారు. ఈ ఏడు రంగాలు భారతదేశ రాబోయే ఆర్థిక, సామాజిక ఎదుగుదలకు చోదక శక్తులుగా నిలుస్తాయని పేర్కొన్నారు. మొదటి ధార మాన్యుఫ్యాక్చరింగ్. దేశ తదుపరి వృద్ధి దశకు మాన్యుఫ్యాక్చరింగ్ బలమైన పునాదిగా మోడీ అభివర్ణించారు. కేవలం చిన్న విడిభాగాల తయారీకే పరిమితం కాకుండా సంపూర్ణ ఉత్పత్తుల తయారీపై భారత్ దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. ప్రపంచ సరఫరా వ్యవస్థలో భారత్‌ను ఒక కీలక భాగస్వామిగా నిలబెట్టేందుకు ధర, నాణ్యత, విస్తృత స్థాయి ఉత్పత్తి అనే మూడు అంశాలపై తయారీదారులు దృష్టి పెట్టాలని సూచించారు. మన ఉత్పత్తులకు ఆకర్షణీయమైన ప్యాకేజింగ్, ఖచ్చితత్వంతో కూడిన నాణ్యత ఐడెంటిటీగా మారాలని చెప్పారు. సప్తధారలో రెండవది వ్యవసాయం, ఆహార భద్రత. దేశ అభివృద్ధి ప్రయాణంలో వ్యవసాయ రంగ ప్రాధాన్యతను నొక్కి చెప్పిన ప్రధాని, ఆర్థిక వృద్ధిలో ఆహార ఉత్పత్తి, వ్యవసాయం ఎప్పటికీ కేంద్రబిందువులుగా ఉంటాయని స్పష్టం చేశారు. సుదీర్ఘకాల ఆహార భద్రతను నిర్ధారించడానికి వ్యవసాయరంగాన్ని బలోపేతంచేసి, ఉత్పాద కతను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. సాంకేతికత, ఆవిష్కరణలు మూడవ ధారగా అభివర్ణించారు. ప్రపంచం డేటాసెంటర్లు, రోబోటిక్స్, సరికొత్త సాంకేతికతల యుగంలోకి అడుగు పెడుతోందని, ఈ రంగాల్లో భారత్ గ్లోబల్ హబ్‌గా మారాలని పిలుపునిచ్చారు. యుపిఐ విజయం

2లో

### హస్తకళా ప్రదర్శనను

## తిలకించిన పవన్ దంపతులు

### అగ్గిపెట్టెలో పట్టే కళాకృతిని చూసి పవన్ ఆశ్చర్యం



రాజమహేంద్రవరం, ఆగస్టు 15: డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తూర్పు గోదావరి జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా హస్తకళల పరిరక్షణే లక్ష్యంగా ధవళేశ్వరంలో ఏర్పాటు చేసిన సెంట్రల్ క్రాఫ్ట్‌వుడ్ బ్యాంకును ఆయన ప్రారంభించారు. అనంతరం తన సతీమణి అన్నా కొణిదెలతో కలిసి ఈ బ్యాంకును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల కళాకృతులను పరిశీలించారు. కళాకృతుల తయారీ, కళపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రదర్శనను అన్నా కొణిదెల ఆసక్తిగా పరిశీలించి పలు కళాకృతులను కొనుగోలు చేశారు. అగ్గిపెట్టెలో పట్టేలా రూపొందించిన కళారూపాన్ని పవన్ దంపతులు ఆసక్తిగా తిలకించారు. చేతివృత్తి కళాకారులను పవన్ అభినందించి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి దుర్గేష్, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

2లో

### నేడు తెరుచుకోనున్న

## శబరిమల ఆలయం



తిరువనంతపురం, ఆగస్టు 15: కేరళలోని ప్రసిద్ధ శబరి మల అయ్యప్ప ఆలయం ఆదివారం తెరుచుకోనుంది. చింగం మాస పూజల నిమిత్తం ఆలయాన్ని తెరుస్తున్నామని, భక్తులకు సౌకర్యాలు కలిపించేందుకు ట్రావెన్ కోర్ దేవస్థానం బోర్డ్ (టీడీబీ), కేఎస్ఆర్‌టీసీ తగిన ఏర్పాట్లు చేస్తున్నాయని అధికారులు తెలిపారు. ఆలయ పూజారి కందరారు బ్రహ్మదత్తన్ సమక్షంలో ఆలయ ప్రధాన పూజారి ప్రసాద్ ఇ.డి.ఆదివారం సాయంత్రం 5 గంటలకు ఆలయాన్ని తెరుస్తారని టీడీబీ ఓ ప్రకటనలో తెలిపింది. మలయాళ నూతన సంవత్సర ఆరంభాన్ని పురస్కరించుకొని ఈనెల 17న ఉదయం 5 గంటల నుంచి భక్తులకు దర్శనం కల్పిస్తారు. చింగం మాస పూజలు ముగిశాక ఆగస్టు 21 రాత్రి 10 గంటలకు ఆలయాన్ని మూసివేసి, తిరిగి ఓనం పండుగ పూజల కోసం ఈనెల 24న తెరుస్తారు.

# స్త్రీశక్తి పథకానికి ఏడాది పూర్తి

- మహిళతో కలసి బస్సులో ప్రయాణించిన బాబు
- పథకం అమలు తీరుతెన్నులపై మహిళలతో సంభాషణ
- మహిళల ఆర్థికాభివృద్ధికి దోహదపడుతోందని వివరణ



అమరావతి,ఆగస్ట్15కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన స్త్రీశక్తి ఉచిత బస్సు పథకానికి నేటితో ఏడాది పూర్తైంది. మహిళల ఆర్థిక సాధికారత కోసం గతేడాది ఆగస్టు 15వ తేదీన 'స్త్రీ శక్తి' పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. ఈ సందర్భంగా స్త్రీ శక్తికి సంవత్సరం- రెట్టింపైన ఆత్మగౌరవం పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు.. రాజధానిలోని పరేడ్ గ్రౌండ్స్ నుంచి మహిళలతో బస్సులో ప్రయాణం చేశారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన మహిళలతో ముఖ్యమంత్రి ముఖాముఖి నిర్వహించారు. పరేడ్ గ్రౌండ్స్ నుంచి సీడ్ యాక్సిస్ రోడ్ మీదుగా సీఎం క్యాంప్ కార్యాలయం వరకు బస్సులో మహిళలతో కలిసి ముఖ్యమంత్రి ప్రయాణం చేశారు. స్త్రీ శక్తి పథకం అమలు తీరు తెన్నుల గురించి మహిళలను అడిగి తెలుసుకున్నారు. మహిళల కుటుంబ స్థితిగతులపై ఆరా తీశారు. ఓ మహిళా రైతుతో సంభాషించిన ముఖ్యమంత్రి... ప్రభుత్వం ఇచ్చే పథకాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. చేపలు అమ్ముకునే ఓ మహిళతో సీఎం మాట్లాడారు. స్త్రీ శక్తి పథకం ద్వారా తనకు నెలకు రూ. 4 వేలు ఆదా అవుతోందని మత్స్యకార మహిళ తెలిపింది. మత్స్యకార మహిళ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు సీఎం. తనకు చక్కెర వ్యాధి ఉందని... ప్రభుత్వ పథకాల ద్వారా వచ్చే లబ్ధితో మందులు కొనుగోలు చేస్తున్నట్టు సదరు మహిళ వెల్లడించింది. ఆరోగ్య అలవాట్లు మార్చుకుంటే అనారోగ్యం దరిచేరదని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సూచించారు. ఆరోగ్యం మెరుగ్గా ఉంటే... సంపాదనను మందుల కొనుగోలు ఖర్చులను ఆదా చేసుకోవచ్చని చెప్పారు. స్త్రీ శక్తి పథకం వల్ల తనకు నెలకు రూ. 1500 ఆదా అవుతోందని నంద్యాల నుంచి వచ్చిన ముస్లిం మహిళ తెలిపింది. స్త్రీ శక్తి పథకం సహా తనకు మొత్తంగా నాలుగు పథకాలు అందుతున్నాయని మహిళ పేర్కొంది. అలాగే విద్యార్థినులకు స్త్రీ శక్తి పథకం చాలా ఉపయోగంగా ఉందని ఓ యువతి వెల్లడించింది. స్త్రీ శక్తి పథకంతో పాటు.. నేతన్న సేవలో పథకం ద్వారా మరింత ఆదాయం వస్తోందని ఉమ్మడి అనంతపురానికి చెందిన చేనేత మహిళ తెలిపింది. ముడి సరుకు తెచ్చేందుకు... నేసిన చీరలను షాపులకు మార్కెటింగ్ చేసేందుకు స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచితంగా ప్రయాణిస్తున్నామని మహిళ పేర్కొంది. గతంలో తన భర్త ఒక్కరే బయటకు వెళ్లి వ్యాపారం చేసేవారని... ఇప్పుడు తాను కూడా బయటకు వెళ్లి వ్యాపారాభివృద్ధి కోసం పని చేయగలుగుతున్నామని చేనేత మహిళ చెప్పుకొచ్చింది.పీలోని పేద, మధ్య తరగతి ప్రజలు, కుటుంబాల స్థితిగతులను తెలుసుకునేందుకు ఈ తరహాలో తాను ముఖాముఖి అవుతున్నానని మహిళలకు సీఎం చంద్రబాబు చెప్పారు. 5 కేటగిరీల బస్సుల్లో స్త్రీ శక్తి పథకం అమలు అవుతోందని.. ఎక్స్‌ప్రెస్, అల్ట్రా పల్లె వెలుగు, ప్లలెవెలుగు, మెట్రో ఎక్స్‌ప్రెస్,

2లో

# తెలుగువారికి చంద్రబాబు శుభాకాంక్షలు

అమరావతి, ఆగస్టు 15 : పంద్రాగస్టు నేపథ్యంలో తెలుగు వారికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 'తెలుగువారికి, ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేళ ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితమే మన స్వాతంత్ర్యం. వారి త్యాగాలకు నిజమైన నివాళి అంటే దేశ భవిష్యత్తును మరింత గొప్పగా నిర్మించడమే. అందుకు 'అనే నేను..' సంకల్పంతో దేశం నాకు ఏం చేసిందని కాదు.. దేశానికి నేను ఏం చేయగలనని అందరూ ఆలోచించాలి'. 'మన చేతిలో జాతీయ జెండా ఉండాలి.. మన గుండెల్లో దేశం కోసం బలమైన అజెండా ఉండాలి. 2047 నాటికి వికసిత్ భారత్.. స్వర్ణాంధ్ర సాకారం చేయాలన్న సమున్నత లక్ష్యంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి. స్వతంత్ర్యం నుంచి సమృద్ధి వైపు.. వికాసం నుంచి వైభవం వైపు ముందుకు సాగాలి. ఈ సంకల్పాన్ని నెరవేర్చుకునేందుకు ఐక్యంగా కలిసి అడుగులు వేద్దాం. జై తెలుగుతల్లి! జై హింద్!' అని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.

# సంపాదకీయం

## హుందాతనం కోల్పోతున్న రాహుల్!

రాజకీయాల్లో హుందాతనం అవసరం. సమయానుకూలంగా మంచిగా మాట్లాడేలా వ్యవహరించాలి. సమస్యలపై అవగాహన ఉండాలి. అందులోనూ ప్రతిపక్షనేతగా ఉన్న వ్యక్తికి ఇవన్నీ అవసరం. ప్రతిపక్ష నేతగా సమర్థత ఉంటేనే రాణిస్తారు. అధికారంలో ఉన్నప్పుడు ఎలాగైనా చెల్లుతుంది. కానీ ప్రతిపక్షనేతగా రాణించాలంటే ప్రజల్లో తన వ్యక్తిత్వం కూడా పెంచుకోవాల్సి ఉంటుంది. మాటలు, చేతలు అన్నీ హుందాగా ఉండేలా చూసుకోవాల్సి ఉంటుంది. లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ ఈ మధ్య మరీ దిగజారి పోయారు. మాటల్లో హుందాతనం లేదు. చేతల్లో అంతకన్నా లేకుండా పోయింది. సర్కస్‌లో జోకర్‌లా, డ్రామాల్లో విదూషకుడిలా ఆయన ప్రవర్తిస్తున్న తీరు జుగుప్స కలిగిస్తోంది. లోక్‌సభలో మాట్లాడాల్సిన సమయంలో మాట్లాడరు. మాట్లాడితే పస ఉండడం లేదు. సమస్యలపై అవగాహన ఉండడం లేదు. విషయంపై పట్టు ఉండడం లేదు. ఇవన్నీ కలగలిపి రాహుల్ గాంధీ విపక్ష నేతగా పూర్తిగా విఫలం అవుతూ వస్తున్నారు. ఇటీవల వరుసగా పార్లమెంట్ సమావేశాలు దెబ్బతినడానికి ప్రధాన కారణం కూడా రాహుల్ అన్న విషయం మరచిపోరాదు. తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలు ఆయన ఎంతగా దిగజారిపోయారో అనడానికి నిదర్శనంగా నిలిచాయి. ఆలింగనాలే ప్రధాన మంత్రి మోదీ విదేశీ దౌత్యం అంటూ... లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు..ఆయన ఆహార్యం సామాన్యులకు కూడా వెగటు పుట్టించేలా ఉన్నాయి. అహంకారం హద్దులు దాటి రాహుల్ నోరుజారుతున్నారనడానికి ఇంతకన్నా నిదర్శం అక్కర్లేదు. ఇది ఓ రకంగా భారత ప్రతిష్ఠను దిగజార్చేలా ఉంది. ఇలాంటి ప్రతిపక్ష నేతను గతంలో ఎప్పుడూ చూడలేదని రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ చేసిన వ్యాఖ్యలు ముమ్మాటికీ నిజం. ఎందుకంటే భారత దౌత్యంపై రాహుల్ చేసినవి దిగజారుడు వ్యాఖ్యలు చూశాక ఇలాంటి ప్రతిపక్ష నేత ఉన్నందుకు దేశ ప్రజలు సిగ్గుపడాలి. ఆయన ప్రవర్తన ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం. రాహుల్ వ్యాఖ్యలు విదేశాల్లో భారత్ ప్రతిష్ఠను దిగజార్చేలా ఉన్నాయి. ఎందుకంటే రాహుల్ అహంకారంతో చేసిన వ్యాఖ్యలు వ్యవహరించిన తీరు పిచ్చిగా మారుతోందనడానికి చెప్పడానికి సిగ్గుపడాల్సిన పనిలేదు. భావి భారత ప్రధాని అని కాంగ్రెస్ శ్రేణులంతా పొగడుతున్న వేళ..ఆయన భాషను, ఆహార్యాన్ని చూస్తుంటే..ఇతనూ ఒక నేతేనా అన్న సందేహం కలుగక మానదు. ఇలాంటి వారిచేతిలో భారత్ పదిలంగా ఉండగలదా అన్న భయం కలుగుతోంది. భారతదేశాన్ని నడపడానికి సుదీర్ఘ అనుభవం కావాలి. పనికిమాలిన నాటకాలు కాదు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని జోకర్లని పిలవడం, మోడీని, అమిత్ షాలను కట్టగట్టి తిట్టడం పరిధికి మించిన విషయం. రాహుల్ వాడుతోన్న భాష మూర్ఖత్వాన్ని, నిరాశను తెలిజేస్తున్నాయి. ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీని ఉద్దేశించి రాహుల్ చేసిన వ్యాఖ్యలు దిగజారుడు రాజకీయాలకు పరాకాష్టగా చెప్పుకోవాలి. అలాగే విదేశాల్లో వివిధ నేతలతో మోడీ ఆలింగనాలపైనా కువ్యాఖ్యలు చేశారు. నిజానికి ఓ ప్రతిపక్షనేతగా ఉన్న వ్యక్తి విదేశీ నాయకులపై రాజకీయ వ్యాఖ్యలు చేసేటప్పుడు గౌరవప్రదమైన వైఖరి ప్రదర్శించాల్సి ఉంటుంది. తానొక విపక్షనేతను అన్నది మరచి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఆయన దిగజారుడు రాజకీయాలకు పారాకాష్టగా చూడాలి. రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర తరవాత ఆయన నాయకత్వం పట్ల ప్రజల్లో కొంత విశ్వసనీయతను పెంపొందించిందనడంలో సందేహం లేదు. ఆ యాత్రతో ఆయన ప్రజల మనిషిగా మారడానికి తపించారు. అయితే సార్వత్రక ఎన్నికల అనంతరం కాంగ్రెస్‌ను మళ్లీ ఒక కుటుంబ వ్యవస్థగా మార్చేయడంతో భారత్ జోడో యాత్ర నాటి ఆదర్శం లేకుండా పోయింది. ఇప్పుడు జన్‌జి అంటూ మాట్లాడుతున్న రాహుల్ వారికి పార్టీలో అవకాశం ఇవ్వలేక పోయారు. ప్రియాంకగాంధీని వయనాడ్ నుంచి లోక్‌సభకు ఎన్నిక చేయించుకున్నారు. తల్లి సోనియాను రాజ్యసభకు పంపారు. తాను రాయబరేలి నుంచి ఎన్నికయ్యారు. ఇది కుటుంబ పార్టీ అనకుండా ఎలా ఉండగలం. వృద్ధనేతలంతా కాంగ్రెస్‌లో పాతుకు పోయారు. యువ నేతలను దరిచేరనీయకుండా చూసుకుంటున్నారు. వీరు జన్‌జీ గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉంది. తాను దక్షిణాదికి ప్రాతినిధ్యం వహిస్తున్నానని, తన సోదరుడు ఉత్తరాదికి ప్రాతినిధ్యం వహిస్తున్నాడని, తద్వారా తాము ఈ సువిశాల దేశాన్ని సమైక్యం చేస్తున్నామని ప్రియాంక చెప్పుకోవడం సిగ్గుచేటు. 2024 సార్వత్రక ఎన్నికలలో 99 సీట్లు గెలుచుకుని కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంగా ఆవిర్భవించడంతో రాహుల్ విధేయులు ఆయనను కాబోయే ప్రధానమంత్రి అని కీర్తించడం ప్రారంభించారు. కొందరు మేధావులు, పాత్రికేయులు కూడా ఆ కీర్తనకు వంతపాడుతూ వచ్చారు. రెండు సంవత్సరాల తరువాత ఇప్పుడు వెనుతిరిగి చూస్తే అంత సీన్ రాహుల్‌కు లేదని అనిపిస్తోంది. తాజాగా రాహుల్ చేష్టలు, వ్యాఖ్యలు ఆయనలో నాయకత్వ పటిమ లేదని నిరూపించాయి. దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ క్రమంగా వెనుకపడిపోతోంది. కాంగ్రెస్ పతనాన్ని రాహుల్‌గాంధీ నిలువరించలేక పోతున్నారు. ప్రధానమంత్రి పదవి విషయంలో నరేంద్ర మోదీతో పోలిస్తే .. రాహుల్‌లో క్రమశిక్షణ, హుందాతనం, విద్యార్హతలు, నాయకత్వ నైపుణ్యాలు ఎక్కడా కనిపించవు. సమయానుకూలంగా ఏదో ఓ సమస్యపై మాట్లాడడం, విదేశాలకు చెక్కేయడం అలవాటు చేసుకున్నారు.

## స్త్రీశక్తి ప థకానికి ఏడాది పూర్తి

సిటీ ఆర్డినరీ కేటగిరీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. ఇప్పటి వరకు రికార్డు స్థాయిలో వివిధ వర్గాల మహిళలు 87 కోట్ల ఉచిత ప్రయాణాలు చేశారని వెల్లడించారు. రోజుకు 24 లక్షల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేస్తున్నారన్నారు. 9,978 బస్సుల్లో.. 7,631 బస్సుల్లో స్త్రీ శక్తి పథకం అమలవుతోందని తెలిపారు. మొత్తం ంఖాఖిఅలో ఉన్న 76 శాతం బస్సుల్లో పథకం అమలు చేస్తున్నామన్నారు. స్త్రీ శక్తికి ముందు బస్సు ప్రయాణాల్లో మహిళల వాటా 40 శాతం ఉండగా.. పథకం అమలుతో 62 శాతం మహిళల ప్రయాణాలు పెరిగాయన్నారు. స్త్రీ శక్తి అమలుతో రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. రాబోయే 10 ఏళ్లలో ఏయే లక్ష్యాలను నిర్దేశిరచుకున్నారంటూ సీఎం ప్రశ్నలు వేశారు. కోటి రూపాయల పెట్టుబడితో తన డ్వాక్రా సంఘం నుంచి వ్యాపారం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు కడప జిల్లాకు చెందని ముస్లిం మహిళ తెలిపింది. ఏఐ రంగంలో నైపుణ్యం సాధించడం ద్వారా తాను ఎంచుకున్న సాఫ్ట్‌వేర్ రంగంలో టాప్ పొజిషన్‌లోకి వెళ్లాలని విశాఖకు చెందిన ఓ ఉద్యోగిని వివరించింది. స్త్రీ శక్తి ద్వారా సుమారు రూ.3 వేలు ఆదా చేసుకోగలుగు తున్నామని యువతి తెలిపింది. ప్రభుత్వం అందిస్తోన్న పథకాలతో మహిళలే ఎక్కువగా సంపాదిస్తు న్నారని.. తాము కూడా మరికొందరికి ఉపాధి చూపగలుగుతున్నామని పలువురు మహిళలు చెప్పుకొచ్చారు. అమరావతి నిర్మాణాలను చూడాలని ఉందని మహిళలు కోరగా.. రాజధానిలో మహిళల పర్యటనకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. రాబోయే రోజుల్లో అందరి ఆదాయం పెరగాలి.. అందరి ఆరోగ్యం బాగుండాలి. అప్పుడే అందరూ సంతోషంగా ఉంటారు... దీన్ని నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం. బాగా వెనుకబడిన కుటుంబాలపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నాం. వారిని ఆదుకునేలా... వారిలో చైతన్యం కలిగించేలా చేస్తున్నాం. అందరూ చదువుకుంటే మెరుగైన ఆలోచనలు వస్తాయి.. మంచి ఆలోచనలు వస్తే అభివృద్ధి అవుతారు. ఆ దిశగా మేం కృషి చేస్తున్నాం. దీన్ని దృష్టిలో పెట్టుకునే ఎంత మంది పిల్లలున్నా అందరికీ తల్లికి వందనం పథకం అమలు చేస్తున్నాం' అని చెప్పారు.పీ4 పథకం ద్వారా కూడా పేద కుటుంబాలకు చేయూతనిచ్చేలా మార్గదర్శులను ముందుకు తెస్తున్నామని సీఎం అన్నారు. డ్వాక్రా సంఘాలను తెచ్చానని.. ప్రొత్సహించానని తెలిపారు. రూ. 25 వేల కోట్లు డ్వాక్రా సంఘాల ద్వారా పొదుపు సొమ్ము బ్యాంకుల్లో ఉందని చెప్పారు. తీసుకున్న బ్యాంక్ రుణాలను తిరిగి చెల్లింపులు జరుపుతున్నారని తెలిపారు. కొన్ని పెద్ద కంపెనీలు కూడా రుణాలను ఎగవేస్తున్నాయని, డ్వాక్రా మహిళలు మాత్రం తీసుకున్న రుణాలను ఠంచనుగా చెల్లింపులు జరిపారని వెల్లడించారు. రౌడీయిజం, ఫ్యాక్షనిజాన్ని కంట్రోల్ చేశామన్నారు. ఇప్పుడు గంజాయి, బ్లేడ్ బ్యాచులను పూర్తి స్థాయిలో నిర్మూలించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గంజాయి నిర్మూలనకు, అవగాహన పెంచేందుకు మహిళలు చొరవ తీసుకోవాలన్నారు. రాజకీయ ముసుగులో నేరాలు చేసే వారిని మహిళలు ఓ కంట కనిపెడుతూ ఉండాలని తెలిపారు. రాజకీయాలను అడ్డం పెట్టుకుని సమాజంలో అశాంతిని రేకెత్తించే వారిని దూరం పెట్టే చైతన్యం ప్రతి ఒక్కరిలోనూ రావాలన్నారు. మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని భావిస్తుంటే... శాంతి భద్రతలకు విఘాతం కలిగించి మహిళలను కొందరు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు విమర్శలు గుప్పించారు.

## హస్తకళా ప్రద్రర్శను తిలకించిన పవన్ దంపతులు

రాష్ట్రవ్యాప్తంగా ఆరు ప్రధాన క్లస్టర్ల పరిధిలో ఏర్పాటు చేసిన క్రాఫ్ట్ వుడ్ బ్యాంకులకు పవన్ వర్చువల్‌గా శ్రీకారం చుట్టారు. ఈ క్రాఫ్ట్ వుడ్ బ్యాంకులు రాష్ట్రవ్యాప్తంగా 5,000 హస్తకళాకారుల కుటుంబాలకు ప్రధాన ముడిసరుకు అయిన కలప కొరత సమస్య నుంచి విముక్తి కలిగించనున్నాయి. రాజమహేంద్రవరం సెంట్రల్ క్రాఫ్ట్ వుడ్ బ్యాంకులో ప్రస్తుతం 30 క్యూబిక్ మీటర్ల కలపను కళాకారుల కోసం అందుబాటులో ఉంచారు. వచ్చే ఐదేళ్లకు సరిపడా కలపను త్వరలో అందుబాటులో ఉంచుతామని అటవీ శాఖ అధికారులు తెలిపారు.

## చేతిలో జాతీయ జెండా.. గుండెలో బలమైన ఎజెండా

స్వాగతం పలికారు. ఆపై జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం సమర్పించారు. పోలీసు దళాల గౌరవ వందనాన్ని ముఖ్యమంత్రి స్వీకరించారు. ఏపీఎస్పీ సహా వివిధ పోలీసు దళాల సన్నద్ధతను చంద్రబాబు సమీక్షించారు. అనంతరం పోలీసు బలగాలు, ఎన్సీసీ క్యాడెట్లు, సీఆర్పీఎఫ్, కర్ణాటక పోలీసు దళం.. మార్చ్ పాస్ట్ నిర్వహించాయి. డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఇతర ఉన్నతాధికారులు సీఎంకు స్వాగతం పలికారు. జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం సమర్పించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. తెలుగు నేల కూడా స్వాతంత్ర్య సమరంలో తనదైన ముద్ర వేసిందన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేళ ఏపీ ప్రజలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ ముఖ్యమంత్రి చంద్రబాబు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితమే మన స్వాతంత్ర్యమని అన్నారు. వారి త్యాగాలకు నిజమైన నివాళి అంటే దేశ భవిష్యత్తును మరింత గొప్పగా నిర్మించడమేనన్నారు. దేశం మనకు హక్కులు, గుర్తింపు, గౌరవం తీసుకొచ్చింది. నా దేశం, నా బాధ్యత అని ముందుకుసాగాలి. దేశం నాకు ఏం చేసిందని కాదు... దేశానికి నేను ఏం చేయగలనని అందరూ ఆలోచించాలని కోరారు. 2047 నాటికి వికసిత్ భారత్... స్వర్ణాంధ్ర సాకారం చేయాలన్న సమున్నత లక్ష్యంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 100 ఏళ్ల స్వాతంత్ర్య వేడుకల నాటికి దేశం, రాష్ట్రం స్వాతంత్ర్యం నుంచి సమృద్ధి వైపు... వికాసం నుంచి వైభవం వైపు ముందుకుసాగాలన్నారు. ఈ సంకల్పాన్ని నెరవేర్చుకునేందుకు ఐక్యంగా కలిసి అడుగులు వేద్దామని చంద్రబాబు పిలుపునిచ్చారు.

## దేశ భవిష్యత్ ప్రగతికి సరికొత్త దిశానిర్దేశం

ద్వారా భారత్ తన సాంకేతిక సామర్థ్యాన్ని ఇప్పటికే ప్రపంచానికి నిరూపించిందని, ఇప్పుడు మరింత పెద్ద లక్ష్యాలను నిర్దేశించు కోవాలని చెప్పారు. అలాగే నెక్ట్స్-జెన్ టెలికమ్యూనికేషన్‌ను వేగవంతం చేస్తూ, స్వదేశీ 6ఉ సాంకేతికతను దేశంలోని మూలమూలకూ తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. నాల్గవ ధారగా మౌలిక వసతులు, 'గతి శక్తి' ద్వారా అనుసంధానాన్ని పెంచడంపై మాట్లాడారు. వ్యాపారాన్ని విస్తరించడానికి, ల్యాజిస్టిక్స్ మెరుగు పరచడానికి, వాణిజ్యాన్ని ప్రోత్సహించడానికి రోడ్లు, హైవేలు, ఎక్స్‌ప్రెస్‌వేల అభివృద్ధి అత్యంత కీలకమని, వాటికి నిరంతరం ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. ఈ వేగవంతమైన కనెక్టివిటీ సరికొత్త ఆర్థిక అవకాశాలను తెరుస్తుందన్నారు.ఐదవ ధారగా 'రక్షా శక్తి' నిలిచింది. రక్షణ రంగంలో దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి, స్వదేశీ తయారీని బలోపేతం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ముఖ్యంగా డ్రోన్లు, కౌంటర్ డ్రోన్ సిస్టమ్స్ వంటి అత్యాధునిక సైనిక సాంకేతికతలపై ఎక్కువ పెట్టుబడులు పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. దేశద్రోహ భద్రతను గట్టిగా ఉంచడానికి ఆత్మనిర్భర్ రక్షణ రంగం ఎంతో అత్యవసరమని తెలిపారు. ఆరవ ధారగా హరిత ఇంధనాన్ని (గ్రీన్ ఎనర్జీ) ప్రధాని గుర్తించారు. పర్యావరణ పరిరక్షణను కాపాడుతూనే భవిష్యత్తు ఇంధన అవసరాలను తీర్చుకోవడానికి క్లీన్ ఎనర్జీ సాంకేతికతల్లో ఆవిష్కరణలు చాలా ముఖ్యం అని చెప్పారు. పునరుత్పాదక ఇంధన రంగాన్ని విస్తరించడానికి, స్వచ్ఛమైన ఇంధన వనరుల వైపు వేగంగా అడుగులు వేయడానికి కృషి చేయాలన్నారు. చివరగా ఏడవ ధారగా భారతదేశం 'సాఫ్ట్ పవర్' ను ప్రధాని ఆవిష్కరించారు. భారత్ సాంస్కృతిక ప్రభావం సరిహద్దులు దాటి విస్తరించిందని చెబుతూ.. యోగా, హస్తకళలు, సినిమాలు, యానిమేషన్, గేమింగ్, డిజిటల్ కంటెంట్, క్రియేటివ్ రంగాలు భారత సాఫ్ట్ పవర్‌కు ప్రధాన స్తంభాలని వెల్లడించారు. భారతదేశ పర్యాటక రంగానికి భారీ అవకాశాలు ఉన్నాయని, విదేశీ పర్యాటకులను ఆకర్షించేందుకు మరింత కృషి చేయాలని కోరారు. జాతీయ పార్కులు, సాంస్కృతిక విశేషాలు, వినోద పరిశ్రమ, వేగంగా విస్తరిస్తున్న 'కాన్సర్ట్ ఎకానమీ' పర్యాటకాన్ని బలోపేతం చేయడానికి, భారత్ గొప్ప వారసత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పడానికి అద్భుతమైన వేదికలని మోడీ స్పష్టం చేశారు.

## "పలు కార్యాలయంలో స్వాతంత్ర వేడుకలు"



తాడేపల్లిగూడెం ఆగస్టు 15 (నేటి -శుభోదయ) తాడేపల్లిగూడెం నియోజకవర్గం లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎండిఓ, ఎంఆర్ఓ, అగ్రికల్చరల్, పోలీస్, ఫైర్, అగ్రికల్చరల్ కార్యాలయల ఎదుట జాతీయ జెండాలను ఎగురవేసి స్వాతంత్ర పోరాట నాయకుల స్ఫూర్తిని ప్రజలకు వివరించారు. తాడేపల్లిగూడెం జనసేన పార్టీ కార్యాలయం వద్ద స్థానిక శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. వైసీపీ కార్యాలయం ఎదుట నియోజకవర్గ ఇన్చార్జ్ వడ్డీ రఘురాం నాయుడు జాతీయ జెండాను ఆవిష్కరించారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎదుట ఇంచార్జ్ వలవల మల్లికార్జునరావు (బాబ్జి) జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రతి కార్యాలయం ఎదుట జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ నాయకులకు నివాళులర్పించి స్వాతంత్ర పోరాట పటిమలు గుర్తు చేశారు. స్వాతంత్ర పోరాటంలో అశువులు తీరిన నాయకులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలలో జనసేన పార్టీ నాయకులు పాలూరి వెంకటేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు వర్తనపల్లి కాశి, వైసీపీ నాయకులు పట్టణ పార్టీ అధ్యక్షులు గొర్రెల శ్రీనివాస్, గుండుమొగులు బలుసులు, తానేటి అజయ్, కలిసేట్టు తాతారావు, బూడి దుర్గాప్రసాద్, తానేటి అజయ్, పెంటపాడు వైసిపి నాయకులు ఎంపీటీసీ సభ్యులు, రెడ్డి సూరిబాబు , పెంటపాడు గ్రామ మాజీ ఉపసర్పంచ్ కొవ్వూరి ప్రసాదరెడ్డి ,బర్ల జయ రాంబాబు, ఉండ్రాజవరపు రాజు, మొఖమట్ల శ్రీనువాసు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న నర్సీపట్నం రూరల్ పోలీసులు

**- కదిరిలో తప్పిపోయిన మహిళను సురక్షితంగా కుటుంబానికి అప్పగించిన ఎస్.ఐ పి.రాజారావు**

**- 15 రోజులుగా ఆచూకీ లేని బాధితురాలికి వైద్యం అందించి, సత్యసాయి జిల్లా పోలీసుల సమన్వయంతో అప్పగింత**

**- స్పందించిన ఉన్నతాధికారులు; రూరల్ పోలీసులకు అభినందనలు**




విశాఖపట్నం నేటి శుభోదయ ఆగస్టు : 16 ప్రజల భద్రతే మా బాధ్యత ... సేవ చేయడమే మా కర్తవ్యం" అని నర్సీపట్నం రూరల్ పోలీసులు మరో సారి నిరూపించారు. పాక్షికంగా మతిస్థిమితం లేక, అనారోగ్యంతో దారి తప్పి వచ్చిన ఒక యువతికి పునర్జన్మ నిచ్చి, సురక్షితంగా ఆమె కుటుంబ సభ్యుల చెంతకు చేర్చారు.

**ఘటన వివరాలు:**

ఈ నెల 12వ తేదీ సాయంత్రం నర్సీపట్నం మండలం, గబ్బాడ గ్రామ శివారు ప్రాంతంలో సుమారు 27 సంవత్సరాల వయస్సు గల ఒక మహిళ అనారోగ్యంతో, తీవ్ర ఇబ్బందికరమైన పరిస్థితిలో తిరుగుతున్నట్లు స్థానికుల ద్వారా నర్సీపట్నం రూరల్ పోలీసులకు సమాచారం అందింది.సమాచారం అందిన వెంటనే స్పందించిన రూరల్ ఎస్.ఐ పి.రాజారావు తన సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకుని, సదరు మహిళను సురక్షితంగా పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆమెను విచారించగా కేవలం తన పేరు భార్గవి అని, స్వస్థలం సత్యసాయి జిల్లాలోని 'కదిరి' అని మాత్రమే చెప్పగలిగింది. ఆమె శారీరకంగా, మానసికంగా బలహీనంగా ఉండటంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎస్.ఐ పి.రాజారావు వెంటనే స్టేషన్ మహిళా సిబ్బంది సహాయంతో ఆమెను నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో చేర్పించి మెరుగైన వైద్య చికిత్స అందించారు.

**పోలీసుల చొరవ -- కుటుంబానికి సమాచారం:**

గత 15 రోజులుగా ఇంటి నుంచి కనిపించకుండా పోయిన కదిరి పట్టణానికి చెందిన చింతలపల్లి సాయి భార్గవి (27) సమాచారాన్ని సేకరించేందుకు నర్సీపట్నం పోలీసులు తక్షణమే రంగంలోకి దిగారు. సత్యసాయి జిల్లా కదిరి పోలీసులతో సమన్వయం చేసుకుని, ఆమె కుటుంబ సభ్యుల ఆచూకీ కనుగొన్నారు. గత మూడు రోజులుగా ఆసుపత్రిలో ఉంచి వైద్య సేవలు అందించిన అనంతరం, పూర్తిగా కోలుకున్న భార్గవిని శనివారం (15.08.2026న) ఆమె తల్లి చింతలపల్లి లక్ష్మికి పోలీసులు సురక్షితంగా అప్పగించారు. కంటికి రెప్పలా కాపాడి తమ బిడ్డను అప్పగించిన నర్సీపట్నం రూరల్ పోలీసులకు ఆమె తల్లి మరియు కుటుంబ సభ్యులు కంటతడి పెట్టుకుని కృతజ్ఞతలు తెలిపారు. సమయస్ఫూర్తితో వ్యవహరించి ఒక ప్రాణాన్ని కాపాడి, బాధ్యతాయుతంగా వ్యవహరించిన నర్సీపట్నం రూరల్ ఎస్.ఐ పి.రాజారావు మరియు సిబ్బందిని జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

# జనరల్ న్యూస్

16 ఆగస్టు 2026, ఆదివారం



# ఆదిలక్ష్మిగా శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి

### --- వాసవి అమ్మవారికి కుంకుమ పూజలు ప్రారంభం





ఒంగోలు, నేటి శుభోదయ : శ్రావణమాసం సందర్భంగా ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో సామూహిక కుంకుమ పూజలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పెద్ద సంఖ్యలో మహిళలు విచ్చేసి లక్ష్మీదేవికి కుంకుమ పూజలు నిర్వహించారు. ఆదిలక్ష్మి గా శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు లొల్లా సూర్యనారాయణ శాస్త్రి మాట్లాడుతూ శ్రావణమాసం అత్యంత భక్తియుత మాసమని, ఎంతో ప్రశస్తమైన మాసమని, ఎన్నో పండుగలు శ్రావణమాసంలో వస్తాయని, శ్రావణమాసంలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం లో నాలుగు శుక్రవారములు, నాలుగు మంగళవారములలో సాయంత్రం 6:30 గంటలకు ఆలయ తదియారాధన సంఘం ఆధ్వర్యంలో సామూహిక కుంకుమ పూజలు జరుగుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరు తమ సౌభాగ్యం నిలుచుటకు, సిరి సంపదలు పొందుటకు, పిల్లల భవిష్యత్తు అభివృద్ధి చెందడానికి శ్రావణమాసంలో లక్ష్మీదేవిని పూజించడం ఆనవాయితీ అని తెలిపారు. ఆలయంలో ఈ ఎనిమిది వారాలు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారు ప్రతివారం ఒక అష్టలక్ష్మి దేవిగా భక్తులను అనుగ్రహిస్తారని,శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం లో నాలుగు శుక్రవారములు, నాలుగు మంగళవారములలో సాయంత్రం 6:30 గంటలకు ఆలయ తదియారాధన సంఘం ఆధ్వర్యంలో సామూహిక కుంకుమ పూజలు జరుగుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరు తమ సౌభాగ్యం నిలుచుటకు, సిరి సంపదలు పొందుటకు, పిల్లల భవిష్యత్తు అభివృద్ధి చెందడానికి శ్రావణమాసంలో లక్ష్మీదేవిని పూజించడం ఆనవాయితీ అని తెలిపారు. ఆలయంలో ఈ ఎనిమిది వారాలు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారు ప్రతివారం ఒక అష్టలక్ష్మి దేవిగ అందరూ ఆలయానికి విచ్చేసి అమ్మవారి దర్శనం చేసుకోవాలని, కుంకుమ పూజల్లో పాల్గొనాలని తెలిపారు. ఆలయ తదియారాధన సంఘం ప్రతినిధులు కార్య నిర్వహణ చేశారు.

# బీజేపీ మాచర్ల కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు యువతకు స్ఫూర్తిదాయకం: ఓర్సు క్రాంతి కుమార్



మాచర్ల :ఆర్సి ఇంచార్జ్ ఆగస్టు 15 ; నేటి శుభోదయ మాచర్ల: భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మాచర్ల పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మాచర్ల పట్టణ అధ్యక్షుడు ఓర్సు క్రాంతి కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, చిన్నారులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా క్రాంతి కుమార్ మాట్లాడుతూ.. ఎందరో మహనీయులు, స్వాతంత్ర్య సమరయోధులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా చేసిన పోరాటాలు, త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. మహాత్మా గాంధీ అహింసా మార్గంలో స్వాతంత్ర్య ఉద్యమాన్ని ముందుకు నడిపించగా, నేతాజీ సుభాష్ చంద్రబోస్, భగత్‌సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, అల్లూరి సీతారామరాజు వంటి వీరులు దేశ స్వాతంత్ర్యం కోసం తమ జీవితాలను అర్పించారని గుర్తుచేశారు. అల్లూరి సీతారామరాజు గిరిజనులను ఏకం చేసి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాగించిన రంపా పోరాటం, భగత్‌సింగ్ దేశం కోసం ఉరికంబాన్ని సైతం ధైర్యంగా స్వీకరించిన త్యాగం యువతకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు, వారు కలలుగన్న బలమైన, సమర్థవంతమైన, అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం సాధించి 80 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా దేశం సాధించిన ప్రగతిని గుర్తుచేసుకుంటూ, రాబోయే తరాలకు దేశభక్తి, జాతీయ సమైక్యత, సామాజిక బాధ్యత విలువలను తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు

# త్యాగధనుల త్యాగాలపై నవ భారత పునాదులు..!

### -మాచర్ల నియోజకవర్గంలో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు
### - మువ్వన్నెల జెండాను ఆవిష్కరించిన: ఎమ్మెల్యే జూలకంటి
### - మాచర్ల: ఆర్ సి ఇన్చార్జ్ ఆగస్టు 15 ;నేటి శుభోదయ





మాచర్ల: త్యాగధనుల త్యాగాలపై నవ భారతం పునాదులు వేసుకుని పురోగమిస్తోందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శ్లాఘించారు. మాచర్ల నియోజకవర్గ వ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.

ముందుగా మాచర్ల మండలం విజయపురిసౌత్‌లోని హైటెక్ ఏవియేషన్ అకాడమీలో, అనంతరం మాచర్ల పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కూడలి, తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వందేమాతరం, భారత్ మాతాకీ జై అంటూ చేసిన నినాదాలతో దేశభక్తి వెల్లివిరిసింది. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు, దేశభక్తుల వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.్యాగధనుల త్యాగాలపై నవ భారతం పునాదులు వేసుకుని పురోగమిస్తోందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శ్లాఘించారు. మాచర్ల నియోజకవర్గ వ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వ హయాంలో భారతదేశం ప్రపంచస్థాయిలో అన్ని రంగాల్లో పోటీ పడుతోందన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేసిన మహనీయుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్ర, దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కిరణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ వేణు, అకాడమీ కెప్టెన్ మమత, స్థానిక ప్రజలు, అధికారులు, కూటమి పార్టీల శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వందేమాతరం, భారత్ మాతాకీ జై అంటూ చేసిన నినాదాలతో దేశభక్తి వెల్లివిరిసింది. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు, దేశభక్తుల వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వ హయాంలో భారతదేశం ప్రపంచస్థాయిలో అన్ని రంగాల్లో పోటీ పడుతోందన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేసిన మహనీయుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్ర, దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కిరణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ వేణు, అకాడమీ కెప్టెన్ మమత, స్థానిక ప్రజలు, అధికారులు, కూటమి పార్టీల శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ఎందరో త్యాగధనుల త్యాగఫలమే స్వాతంత్ర్యం

### --- వి హెచ్ పి ప్రాంత మఠమందిర ప్రాముఖ్ శివశంకర్
### --- వి హెచ్ పి కార్యాలయంలో ఘనంగా 80వ భారత స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు





ఒంగోలు, నేటి శుభోదయ ::: విశ్వహిందూ పరిషత్ కార్యాలయం అయోధ్య భవనం లో 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రాంత అర్చక పురోహిత మఠమందిర ప్రముఖ శివశంకర్ జాతీయ పతాకమును ఎగురవేశారు. కార్యక్రమము ప్రారంభముగా వందేమాతర గీతమును ఆలపించారు. అనంతరం జరిగిన సమావేశములో శివ శంకర్ మాట్లాడుచూ బానిసత్వ లక్షణాలను సంకెళ్ళను తొలగించుకొని స్వాతంత్ర్య సిద్ధికోసము ఎందరో తమ ప్రాణాలను త్యాగం చేశారని, వారి త్యాగ ఫలముతో సాధించిన స్వాతంత్ర్యమును నిలుపుకునే విధముగా ప్రతిఒక్కరు దేశభక్తితో దేశ రక్షణలో నిలవాలని, లేనిచో మరల పరదేశస్తులు కాచుకొని ఉన్నారని, విశ్వహిందూ పరిషత్ దేశ భక్తి పెంపొందించుటకు, రక్షణకు కృషిచేస్తున్నదని తెలిపారు. చివరగా జాతీయ గీతం జన గణ మన గీతమును ఆలపించారు. కార్యక్రమంలో బ్రహ్మానంద రెడ్డి గారు ప్రాంత సత్సంగ ప్రముఖ సోమ సుబ్బారావు ఇనమనమల్లూరి సీతా రామయ్య, జిల్లా కార్యదర్శి ఈమని బలరాం, జిల్లా మాతృశక్తి ప్రముఖ కర్న సునందాదేవివేమూరి చక్రధర పెరుమాళ్ళు, కే బాదరయ్య, జిల్లెళ్ళమూడి వెంకటేశ్వర్లు, పసుమర్తి వెంకటేశ్వర్లు, సాధు శ్రీనివాసగుప్త తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువత, విద్యార్థులలో దేశ భక్తి పెంపొందించాలి

### --- జై జవాన్, జై కిసాన్ నినాదంతో ముందుకు సాగుదాం



నంద్యాల, నేటి శుభోదయ ::: భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు కాపాడుకుంటూ, విద్యార్థి, యువతకు జాతియోధ్యమ నాయకుల త్యాగాలు వివరించి, దేశ భక్తి పెంపొందించాలని, భారతదేశానికి జై జవాన్, జై కిసాన్ నినాదం పునాదిలాంటిదని టీడీపీ సీనియర్ నాయకులు, అటు రైతులకు కష్టం వస్తే భారత దేశానికి ఎంతో నష్టం కలుగుతుందన్నారు. యువత, విద్యార్థుల చె లాలు అందరికీ సమానంగా అందేలా చూడాల్సిన భాధ్యత ప్రభుత్వాలపై ఉందని, అవినీతి రహిత పాలన దేశానికి ఎంతో అవసరం అన్నారు. అనంతరం మూడు రంగుల బైరెడ్డి రాజశేఖరరెడ్డి ఎగురవేశారు. పునాదిలాంటిదని టీడీపీ సీనియర్ నాయకులు, అటు రైతులకు కష్టం వస్తే భారత దేశానికి ఎంతో నష్టం కలుగుతుందన్నారు. యువత, విద్యార్థుల చె లాలు అందరికీ సమానంగా అందేలా చూడాల్సిన భాధ్యత ప్రభుత్వాలపై ఉందని, అవినీతి రహిత పాలన దేశానికి ఎంతో అవసరం అన్నారు. అనంతరం మూడు రంగుల జాతీయ జెండాను బైరెడ్డి రాజశేఖరరెడ్డి ఎగురవేశారుఅనంతరం మూడు రంగుల జాతీయ జెండాను బైరెడ్డి రాజశేఖరరెడ్డి ఎగురవేశారు. ఈ కార్యక్రమలో రాయలసీమ విద్యార్థి సంఘం వ్యవస్థాపకులు సీమ కృష్ణ రాథోడ్, గణేష్ నాయక్, రాజశేఖరరెడ్డి, బుధవారుపేట సురేష్, ఆటోనగర్ కార్మికులు పాల్గొన్నారు.

# జగనన్నకు స్వాగతం పలికితే అక్రమ కేసులా?

**- ఎవరికీ భయపడేది లేదు: వైఎస్సార్‌సీపీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇల్లపు రాము**

**- విశాఖ ఎయిర్‌పోర్ట్ ఘటనలో ఇల్లపు రాముపై కేసు నమోదు.. 41 సీఆర్పీసీ నోటీస్ జారీ**

**- స్టేషన్‌కు హాజరై నోటీసు స్వీకరించిన ఇల్లపు రాము..**

విశాఖపట్నం నేటి శుభోదయం ఆగస్టు 15 గాజువాక : ప్రజాస్వామ్యంలో తమ అభిమాన నాయకుడికి స్వాగతం పలికేందుకు వచ్చిన వైఎస్సార్‌సీపీ శ్రేణులపై కూటమి ప్రభుత్వం కావాలనే కక్షపూరితంగా తప్పుడు కేసులు బనాయిస్తోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇల్లపు రాము తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ?గత జులై 30వ తేదీన వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి శ్రీకాకుళం పర్యటనకు వెళ్తూ విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవాన్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున శాంతియుతంగా స్వాగతం పలికేందుకు విమానాశ్రయం వద్దకు తరలివచ్చారు. అయితే, ప్రజల నుంచి వచ్చిన భారీ స్పందనను చూసి ఓర్వలేక ప్రభుత్వం అధికారులపై ఒత్తిడి తెచ్చి అడ్డంకులు సృష్టించింది. అనంతరం ప్రభుత్వ ఆదేశాలతో వైఎస్సార్‌సీపీ నేతలపై అక్రమ కేసులు నమోదు చేశారు. ఇందులో భాగంగా జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇల్లపు రాముపై కూడా కేసు నమోదు చేసి, 41 సీఆర్పీసీ నోటీస్ జారీ చేయగా.. ఆయన స్టేషన్‌కు హాజరై నోటీసును స్వీకరించారు. నోటీసు స్వీకరించిన అనంతరం ఇల్లపు రాము మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ?"కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజలకు ఇచ్చిన హామీలను గాలి కొదిలేసి, కేవలం వైఎస్సార్ కాంగ్రెస్



పార్టీ శ్రేణులపై కక్షసాధింపు రాజకీయాలు చేయడమే ఏకైక లక్ష్యంగా పెట్టుకుంది. మా ప్రియతమ నేత జగనన్నకు స్వాగతం పలకడం కూడా నేరమేనా? ప్రజల్లో జగనన్నకు ఉన్న ఆదరణను, ప్రజాబలాన్ని చూసి ఓర్వలేకనే ప్రభుత్వం ఇలాంటి పిరికిపంద చర్యలకు దిగుతోంది. ?ప్రభుత్వ అరాచకాలను ప్రశ్నించే వారిపై, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తున్నారు. ఇలాంటి తప్పుడు కేసులకు, ప్రభుత్వ బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదు. జగనన్న సైనికులుగా ప్రజాక్షేత్రంలో ప్రజల తరఫున నిలబడి ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటం చేస్తూనే ఉంటాం. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు.. కూటమి ప్రభుత్వం చేస్తున్న ఈ నియంతృత్వ పోకడలకు ప్రజలే తగిన సమయంలో బుద్ధి చెబుతారు" అని ఇల్లపు రాము స్పష్టం చేశారు.

# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలి

కారంపూడి: నేటి శుభోదయ ఆగస్టు 15 పల్నాడు జిల్లా కారంపూడి కారంపూడి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రజా వైద్యశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పంగులూరి అంజయ్య మాట్లాడుతూ.. భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించడం వెనుక ఎందరో మహనీయుల అపారమైన త్యాగాలు, పోరాటాలు ఉన్నాయని అన్నారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా స్వాతంత్ర్య సమరయోధులు తమ కుటుంబాలను, సుఖసంతోషాలను పక్కనపెట్టి దేశం కోసం పోరాడారని పేర్కొన్నారు. ఎంతోమంది లాఠీ దెబ్బలు, జైలు శిక్షలు, చిత్రహింసలను ఎదుర్కొని, మరెందరో తమ ప్రాణాలను సైతం త్యాగం చేశారని గుర్తుచేశారు. మహాత్మా గాంధీ, నేతాజీ సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు, పొట్టి శ్రీరాములు వంటి మహనీయులు దేశ స్వాతంత్ర్యం, ప్రజల హక్కుల కోసం చేసిన పోరాటం చిరస్మరణీయమన్నారు. వారి త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను కేవలం జాతీయ పర్వదినాల రోజుల్లోనే కాకుండా, నిత్యం స్మరించుకోవాలని, వారి ఆశయాలను భావితరాలకు అందించాలని పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడంతో పాటు ప్రజాస్వామ్య విలువలు, జాతీయ సమైక్యత, దేశభక్తిని ప్రతి ఒక్కరూ పెంపొందించుకోవాలని అంజయ్య సూచించారు. ముఖ్యంగా యువత దేశాభివృద్ధిలో భాగస్వాములై, సమాజం పట్ల బాధ్యతతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గంట శ్రీనివాసరెడ్డి, మండల ఎంపీపీ బొల్లినేటి కనకదుర్గ శ్రీనివాసరావు, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు గొల్ల సురేష్ యాదవ్, టీడీపీ నాయకులు







చప్పిడి రాము, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ లక్ష్మీ మౌనిక, మాజీ సీహెచ్‌ఓ కె. మల్లయ్య, హెల్త్ అసిస్టెంట్ లాలు నాయక్, మస్తాన్‌వలి, ఏఎన్‌ఎం రమాదేవి బాయి, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, విద్యార్థినీ విద్యార్థులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కారంపూడి పీహెచ్‌సీకి జిల్లా స్థాయిలో ఉత్తమ పీహెచ్‌సీ పురస్కారం





మాతా శిశు ఆరోగ్య సేవల్లో విశిష్ట సేవల కారంపూడి

నేటి శుభోదయ ఆగస్టు 15 పల్నాడు జిల్లా కారంపూడి

మాతా శిశు ఆరోగ్య సేవలను అత్యుత్తమంగా అందిస్తూ ప్రజలకు నిరంతరం వైద్య సేవలు అందిస్తున్న కారంపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జిల్లా స్థాయిలో ఉత్తమ పీహెచ్‌సీగా ఎంపికై ప్రశంసా పురస్కారాన్ని అందుకుంది. ఈ పురస్కారాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. రత్న మన్మోహన్ చేతుల మీదుగా కారంపూడి పీహెచ్‌సీ వైద్యాధికారి డా. రమ్య అందుకున్నారు. కారంపూడి పీహెచ్‌సీ చీూూ సెంట్రల్ టీం ఇన్‌స్పెక్షన్‌లో 94.3 శాతం స్కోర్ సాధించి జిల్లాలోనే అత్యధిక స్కోర్ సాధించిన పీహెచ్‌సీగా నిలవడం విశేషం. నాణ్యమైన వైద్య సేవలు, మాతా శిశు సంరక్షణలో పీహెచ్‌సీ సిబ్బంది చేస్తున్న కృషికి ఈ పురస్కారం గుర్తింపుగా నిలిచింది. ముఖ్యంగా హైరిస్క్ గర్భిణీలను ముందస్తుగా గుర్తించడం, వారి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించడం, ప్రసవ సేవలు అందించడం, శిశు సంరక్షణ వంటి కీలక సేవలను పీహెచ్‌సీ సిబ్బంది 24/7 అందిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణీలు, చిన్నారులకు సకాలంలో వైద్య సేవలు అందేలా సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. అదేవిధంగా నరమలపాడు సబ్‌సెంటర్‌కు చెందిన మీూా/జనూ ఫాతిమా రాణి హైరిస్క్ గర్భిణీల గుర్తింపు, నిరంతర పర్యవేక్షణ, ఫీల్డ్ స్థాయిలో వైద్య సేవలను సమర్థవంతంగా అమలు చేయడంలో విశేష సేవలు అందించినందుకు ప్రశంసా పురస్కారం అందుకున్నారు. కారంపూడి పీహెచ్‌సీ సాధించిన ఈ 94.3 శాతం అత్యుత్తమ స్కోర్, జిల్లా స్థాయిలో ఉత్తమ పీహెచ్‌సీగా గుర్తింపు పొందడం వైద్యాధికారి డా. రమ్యతో పాటు మొత్తం వైద్య సిబ్బంది సమష్టి కృషికి నిదర్శనమని పలువురు అభినందించారు.

# రైతులకు ఉరి.. బినామీలకు సిరి..!!



విశాఖపట్నం నేటి శుభోదయ ఆగస్టు : 15 విశాఖపట్నంలోని పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, మాజీ ఎమ్మెల్సీ సూర్యనారాయణరాజు. వారితోపాటు మీడియా సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు కంబాల జోగులు, అన్నంరెడ్డి అదీప్‌రాజ్, పెట్ల ఉమాశంకర్ గణేశ్, చింతలపూడి వెంకట్రామయ్య, పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డేటి ప్రసాద్, అనకాపల్లి నియోజకవర్గం పార్టీ సమన్వయకర్త మలసాల భరత్, నియోజకవర్గ పరిశీలకులు గండి రవి, వీసం రామకృష్ణ, సత్యారావు తదితరులు. సహకార నిబంధనలకు విరుద్ధంగా ఫ్యాక్టరీల లిక్విడేషన్ ప్రక్రియ రైతుల జనరల్ బాడీ మీటింగ్ లేకుండానే నిర్ణయాలు ఆస్తుల విక్రయం ముసుగులో ఏపీఐఐసీ ద్వారా తమ అనుయాయులకు భూములు కట్టబెట్టే కుట్ర అప్పుల భారం రైతులపై మోపొద్దు: రుణాలను ప్రభుత్వమే గ్రాంట్‌గా భరించి బకాయిలు తీర్చాలి :వైయస్సార్‌సీపీ నాయకుల డిమాండ్ గతంలో రైతులను ఆదుకున్నది వైఎస్సార్సీపీ ప్రభుత్వమే చక్కెర కర్మాగారాలకు రూ.90 కోట్ల పైచిలుకు నిధులిచ్చాం సెప్టెంబర్ 20లోగా రైతులు, కార్మికుల బకాయిలు చెల్లించాలి ప్రభుత్వం స్పందించకుంటే వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో మహా ఉద్యమం :ప్రెస్‌మీట్‌లో తేల్చి చెప్పిన వైయస్సార్‌సీపీ నాయకులు విశాఖపట్నం రాష్ట్రంలో దశాబ్దాల చరిత్ర కలిగిన కోఆపరేటివ్ చక్కెర కర్మాగారాలను నిర్వీర్యం చేసి, వాటి ఆస్తులను కొల్లగొట్టేందుకు కూటమి ప్రభుత్వం భారీ కుట్రకు తెరతీసిందని వైఎస్సార్సీపీ నేతలు మండిపడ్డారు. సహకార నిబంధనలకు విరుద్ధంగా ఏటికొప్పాక, తాండవ, తుమ్మపాల తదితర ఫ్యాక్టరీలను లిక్విడేషన్ చేసి భూములను ఏపీఐఐసీకి కట్టబెట్టేందుకు జరుగుతున్న యత్నాలను వారు తీవ్రంగా వ్యతిరేకించారు. విశాఖపట్నంలోని పార్టీ కార్యాలయంలో మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, మాజీ ఎమ్మెల్సీ సూర్యనారాయణరాజు ఈ అంశంపై మీడియాతో మాట్లాడారు. వేలాది రైతులు షేర్ హోల్డర్లుగా ఉన్న ఫ్యాక్టరీల భవిష్యత్తుపై వారితో కనీసం జనరల్ బాడీ మీటింగ్ కూడా నిర్వహించకుండా ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం దారుణమన్నారు. అప్పులు తీర్చే నెపంతో ఆస్తులను విక్రయించి, తమ అనుయాయులకు ఈ భూములను కారుచౌకగా కట్టబెట్టడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి పావులు కదుపుతున్నారని ఆరోపించారు. ఈ కుట్రలను అమలు చేసేందుకే నామమాత్రంగా నలుగురు మంత్రులతో గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ ఏర్పాటు చేశారని విమర్శించారు. రైతులకు సంబంధించిన భూములను లాక్కోవాలని చూస్తే వైఎస్సార్సీపీ చూస్తూ ఊరుకోదని, వారికి అండగా న్యాయపోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రైతుల కోసం ప్రతి ఏటా నిధులు కేటాయించి, సుమారు రూ.90 కోట్లు ఇచ్చి సహకార ఫ్యాక్టరీలను ఆదుకున్నారని గుర్తు చేశారు. గోవాడ షుగర్ ఫ్యాక్టరీ పరిధిలో ఉన్న 24 వేల మంది రైతులకు, కార్మికులకు సంబంధించిన రూ.35 కోట్ల బకాయిలను వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు ప్రభుత్వం హామీగా ఉన్న రుణాలను రైతులపై మోపకుండా, వాటిని ప్రభుత్వమే గ్రాంట్‌గా భరించి రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత కూటమి సర్కార్ పై ఉ ందన్నారు. రైతుల షేర్ క్యాపిటల్, ఫ్యాక్టరీ లాభాలతో ఏర్పడిన పదుల ఎకరాల ఆస్తులపై పెత్తనం చెలాయించే హక్కు ప్రభుత్వానికి ఎక్కడిదని వారు సూటిగా ప్రశ్నించారు. రైతులను సంప్రదించకుండా ఏపీఐఐసీకి ఆస్తుల బదలాయింపు పేరుతో తీసుకొచ్చిన జీవోలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని తేల్చి చెప్పారు. సెప్టెంబర్ 20వ తేదీలోగా రైతుల బకాయిలు చెల్లించి, జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేసి ఫ్యాక్టరీల భవిష్యత్తుపై ప్రభుత్వం ఒక స్పష్టమైన ప్రకటన చేయాలి. అలా జరగని పక్షంలో, సెప్టెంబర్ 20 తర్వాత వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున జనరల్ బాడీ నిర్వహించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని హెచ్చరించారు. ప్రెస్‌మీట్‌లో ఎవరెవరు ఏం మాట్లాడారంటే..: ఏపీఐఐసీ ద్వారా అనుయాయులకు కట్టబెట్టే కుట్ర :బూడి ముత్యాల నాయుడు, మాజీ ఉప ముఖ్యమంత్రి -- ఏటికొప్పాక, తుమ్మపాల, తాండవ చక్కెర కర్మాగారాలను లిక్విడేషన్ చేసే దిశగా ప్రభుత్వం లను వారు తీవ్రంగా వ్యతిరేకించారు. విశాఖపట్నంలోని పార్టీ కార్యాలయంలో మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, మాజీ ఎమ్మెల్సీ సూర్యనారాయణరాజు అనుయాయులకు కట్టబెట్టేందుకు నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. నలుగురు మంత్రులతో ఏర్పాటు చేసిన కమిటీ నామమాత్రపు కమిటీగా ఉంది. ఏటికొప్పాక, తాండవ, భీమసింగ్ ఫ్యాక్టరీలను లిక్విడేషన్ చేయడంతో పాటు, ఇతర ఫ్యాక్టరీల విషయంలోనూ కోర్టు కేసుల ఫలితాలకు లోబడి లిక్విడేషన్ చర్యలు తీసుకునేలా జీవోలో నిర్ణయాలు ఉన్నాయి.

# గంజాయి బ్యాక్ వార్డు లింక్ ముద్దాయి ఒడిస్సాలో అరెస్ట్..!!

**- భీమిలి సి.ఐ దివాకర్ యాదవ్ మరియు టీం సంచలన విజయం**

విశాఖపట్నం నేటి శుభోదయ ఆగస్టు : 15 విశాఖ సిటీ పోలీస్ కమీషనర్ డ్రా శంకబ్రత బాగ్చి ఐపీస్ ఆదేశాలతో భీమిలి పోలీసులు గంజాయి సరఫరా గొలుసును ఛేదించడంలో మరో కీలక ముద్దాయిని అరెస్ట్ చేశారు. ఈ సంవత్సరం ఫిబ్రవరిలో భీమిలి పోలీసులకు చిక్కిన గంజాయి కేసులో బ్యాక్ వార్డు లింక్ ముద్దాయి దీపున్ ప్రధాన్ పోలీసులకు చిక్కకుండా తప్పించుకుని తిరుగుతున్నాడు. గంజాయి పండిస్తున్న



